మద్యం తాగి వాహనాలు నడపొద్దు

సిటీబ్యూరో, జనవరి 10(నమస్తే తెలంగాణ): అతివేగంతో డ్రైవింగ్ చేసి ఇంట్లో విషాదానికి కారణం కావొద్దని ఖైరతాబాద్ ఆర్టీవో పురుషోత్తం రెడ్డి అన్నారు. జాతీయ భద్రతా మాసోత్సవంలో భాగంగా బర్కత్‌పూరలోని ఆర్టీసీ బస్ డిపోలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడపొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మంజుల, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

రైలులో తరలిస్తున్న ఎన్‌డీపీఎల్ మద్యం పట్టివేత

సిటీబ్యూరో, జనవరి 10(నమస్తే తెలంగాణ): గోవా నుంచి నగరానికి రైలులో తరలిస్తున్న రూ.లక్ష విలువజేసే నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని శంషాబాద్ అబ్కారీ పోలీసులు పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఏఈఎస్ జీవన్‌కిరణ్ కథనం ప్రకారం.. గత కొంత కాలంగా గోవా నుంచి నగరానికి పెద్ద ఎత్తున నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం సరఫరా జరుగుతున్న నేపథ్యంలో గోవా నుంచి నగరానికి రాకపోకలు సాగించే వాస్కోడీగామా రైలుపై ప్రత్యేక నిఘా పెట్టారు. శుక్రవారం శంషాబాద్ నుంచి సికింద్రాబాద్ వరకు రైలులో తనిఖీలు నిర్వహించగా.. 49 మద్యం బాటిళ్లు లభించాయి. వీటి విలువ దాదాపు లక్ష రూపాయల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ బాలరాజు, చంద్రశేఖర్, ఎస్ఐలు రవి, వెంకటేశ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్స్‌తో జరభద్రం

- అంకెలు, అక్షరాల్లో గారడీ వద్దు..!
- ఎంవీ యాక్ట్ నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్స్ ఉండాల్సిందే..
- సంక్రాంతి దృష్ట్యా ఆర్టీఏ అధికారుల ప్రత్యేక తనిఖీలు

సిటీబ్యూరో, జనవరి 10(నమస్తే తెలంగాణ): నంబర్ ప్లేట్స్‌తో జరభద్రం.. ఇష్టమొచ్చినట్టుగా నంబర్లను రాసుకుంటే ఆర్టీఏ అధికారులకు దొరికినట్టే. జరిమానాలతో పాటు వాహనాలను సీజ్ కూడా చేసే ప్రమాదం ఉంది. ఇటీవల కాలంలో చాలా మంది తమ వాహనాల నంబర్‌ప్లేట్లపై ఇంగ్లిష్ అక్షరాలను పోలి ఉన్న అంకెలను అమర్చుకుంటున్నారు. మరికొందరు నంబర్‌లో ఒక అంకెను చెదరగొట్టి వాహనాలను తిప్పుతున్నారు. ఇంకొందరూ ఒకే నంబర్ ప్లేట్‌తో రెండు వాహనాలను నడుపుతున్నారు. ఇతర రాష్ట్ర వాహనాలు సైతం అనుమతి లేకున్నా ఇక్కడి నంబర్ ప్లేట్స్ తగిలించుకుని రాష్ట్రంలో తిప్పుతున్నారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా వైట్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలు ప్రయాణికులను ఎక్కించుకుని ట్రిప్పులు కొడుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి ఆదాయం రావడంలేదని అధికారులు చెబుతున్నారు. అందులో భాగంగా రవాణా శాఖాధికారులు ప్రత్యేక బృందాలుగా తనిఖీల ప్రక్రియ ముమ్మరం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ట్రావెల్స్ బస్సులపై సైతం నిఘా పెట్టి వాహనాలను సీజ్ చేస్తున్నారు. ఎంవీ యాక్ట్ 1989.. ఎంవీ యాక్ట్ 50, 51 నిబంధనల ప్రకారం.. ద్విచక్ర వాహనాలు, లైట్ మోటార్ వెహికిల్ కార్లు రిజిస్ట్రేషన్ అంకెలు, అక్షరాలు కచ్చితంగా వైట్ ప్లేట్‌పై బ్లాక్ కలర్‌లో ఉండాలి. కమర్షియల్ వాహనాలైతే యెల్లో ప్లేట్‌పై బ్లాక్ లెటర్స్‌తో నంబర్ ఉండాలి. రిజిస్ట్రేషన్ నంబర్ రెండు వరుసల్లో ఉండాలి. స్టేట్ కోడ్(టీఎజీ) అండ్ రిజిస్ట్రేషన్ అథారిటీ కోడ్ తర్వాత మిగిలిన నంబర్ రెండో వరుసలో ఉండాలి. హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్‌ను స్క్యాన్ చేస్తే వెహికిల్ వివరాలతో పాటు ఓనర్ డిటెయిల్స్ మొత్తం తెలుస్తాయని అధికారులు చెబుతున్నారు. వాహనాలు దొంగతనం జరిగినా.. ప్రమాదానికి గురైనా వివరాలు తెలుసుకోవచ్చు.

ట్రావెల్స్‌పై నిఘా..!

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్‌పై ఆర్టీఏ అధికారులు కొరడా ఝుళిపిన్నారు. శుక్రవారం తెల్లవారుజామున గ్రేటర్ వ్యాప్తంగా రవాణా అధికారుల బృందాలు పలు ప్రాంతాల్లో నిఘా పెట్టి వాహనాల తనిఖీ చేశారు. ట్రావెల్స్ రూల్స్‌కు వ్యతిరేకంగా నడుస్తున్న 17 బస్సులను సీజ్ చేశారు. కొన్ని ట్రావెల్ బస్సుల యజమానులపై కేసులు నమోదు చేశారు.ఈనేపథ్యంలో అధికారులు ట్రావెల్ బస్సులు ఎక్కువగా నడిచే రూట్లల్లో అధికారులు రైడ్ చేశారు. ఫిట్‌నెస్, ట్యాక్సీ, లైసెన్స్, బీమా, ఫైర్ సేఫ్టీ, ఓవర్‌స్పీడ్, పరిమితికి మించిలోడ్, హారన్ మోత, ఫస్ట్ ఎయిడ్ కిట్ తదితర వాటిని చెక్ చేశారు. కొన్ని ట్రావెల్ బస్సులు ఫైర్ సేఫ్టీ పాటించడంలేదని అధికారులు గుర్తించారు.

నిబంధనల ప్రకారం నడుచుకోవాలి

తనిఖీలు ముమ్మరం చేశాం. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను సీజ్ చేస్తాం. నకిలీ నంబర్ ప్లేట్లతో వాహనాల రాకపోకలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పండుగ నేపథ్యంలో ప్రయాణాలు చేసే వారు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. అతి వేగంతో డ్రైవింగ్ చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. హెల్మెట్ ధరించడం, కారు సీటు పెట్టుకోవడం, రోడ్డు నిబంధనలు, వేగ సూచికలకు అనుగుణంగా వెళ్లడం తదితర నిబంధనలు పాటించాలి.

– సి.రమేశ్, హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఆరుగురికి జరిమానా

ఘట్‌కేసర్ పట్టణం యంనంపేట్ చౌరస్తాలో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న నిందితుడు

ఘట్‌కేసర్, జనవరి 10: మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురికి కోర్టు జరిమానా విధించినట్లు ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై.రవీందర్ తెలిపారు. ఘట్‌కేసర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధి యంనంపేట్ చౌరస్తాలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఆరుగురిని కోర్టులో హాజరుపర్చగా.. జరిమానా విధించినట్లు చెప్పారు. అందులోని ముగ్గురికి ట్రాఫిక్ విధులు నిర్వర్తించాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు చెప్పారు. ఈ మేరకు రెండు రోజులుగా ట్రాఫిక్ నిబంధనలను తెలియజేసే ఫ్లెక్సీ పట్టుకుని ట్రాఫిక్ విధులు నిర్వహించినట్లు చెప్పారు. మద్యం తాగి పట్టుబడిన ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మేడ్చల్, జనవరి 10: ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి కింద పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డబిల్‌పూర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం గురువారం అర్ధరాత్రి డబిల్‌పూర్ నుంచి వీరారెడ్డిపల్లికి వెళ్తుండగా.. డబిల్‌పూర్ రైల్వేగేట్ వద్ద ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి జారిపడటంతో తలకు తీవ్ర గాయమైంది. ఈ ఘటనలో శ్రీశైలం అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి సరఫరా ముఠా అరెస్ట్

సిటీబ్యూరో, జనవరి 10(నమస్తే తెలంగాణ): ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా చేస్తున్న రెండు వేర్వేరు ముఠాలను మహేశ్వరం ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్ కథనం ప్రకారం...కుత్బుల్లాపూర్‌కు చెందిన నాయిని శ్యామ్, హయత్‌నగర్‌కు చెందిన కందుకురి చందు, మర్రి అఖిల్ రాజ్, అరుట్ల గ్రామానికి చెందిన బుర రాజేశ్‌కుమార్, దాస రమోని రాఘవేందర్, నాదర్‌గుల్‌కు చెందిన చిత్రం ఉదయ్ కిరణ్, మంచాల్‌కు చెందిన జోగు వరుణ్‌కుమార్, గుడిమల్ల మహేశ్ గంజాయికి అలవాటు పడ్డారు. కొందరు గతంలో గంజాయి కేసులో అరెస్టైన వాళ్లున్నారు. ఈజీగా డబ్బు సంపాదించాలంటే గంజాయితో సాధ్యమని ఒడిశాలోని మల్కాన్‌గిరికి వెళ్లి అక్కడ కిలో రూ.3వేలకు గంజాయి కొని, ఇక్కడ దానిని 100 గ్రాములు రూ.2వేలకు విక్రయించాలనుకున్నారు. దానిలో భాగంగా రూ.21వేలతో 7కిలోల గంజాయి కొనుక్కోని నగరానికి వచ్చారు. గంజాయి అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా.. అమ్మే వారితోపాటు కొనేవారిని కూడా పోలీసులు అరెస్ట్ చేసి 8 మంది సభ్యులున్న ఈ ముఠా నుంచి 4.5 కిలోల గంజాయి, మూడు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో ఎస్‌ఓటీ ఎల్బీనగర్ పోలీసులు గుర్రంగూడకు చెందిన బుర్సు నరేందర్ శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. నిండు ప్రాణం బలి

స్తంభంపై మరమ్మతులు చేస్తుండగానే విద్యుత్ సరఫరా.. అక్కడికక్కడే మృతి

తక్షణ సాయంగా రూ.10 లక్షలు ప్రకటించిన అధికారులు, కాంట్రాక్టర్లు

మృతుడు ప్రశాంత్(ఫైల్)

జవహర్‌నగర్, జనవరి 10: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో.. ఓ నిండు ప్రాణం బలైంది. విద్యుత్ అధికారులు ఎల్‌సీ తీసుకుని.. కార్మికుడితో విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తుండగానే మళ్లీ తిరిగి విద్యుత్ సరఫరా కావడంతో 11కేవీ వైర్లు తగిలి ఓ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుడు మృత్యువాతపడ్డాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి సంతోష్‌నగర్‌లో శుక్రవారం చోటుచేసుకున్నది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం... ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలం, గోవింద్రాల బంజార్ తండా గ్రామానికి చెందిన బానోత్ ప్రశాంత్(26) జవహర్‌నగర్ కార్పొరేషన్ సంతోష్‌నగర్‌కు వలస వచ్చి విద్యుత్ సంస్థలో ప్రైవేటు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ప్రశాంత్ భార్య సరిత(9 నెలల గర్భిణీ)తో కలిసి జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం సంతోష్‌నగర్‌లో విద్యుత్ వైర్లు మార్చుతుండగా.. ఆకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే స్థానికంగా ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. ఈ మేరకు విద్యుత్ ఏఈ, లైన్‌మన్, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే మా భర్త మరణించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే మృతి

స్తంభంపై ప్రశాంత్ విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా.. ఏఈ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. ఎల్‌సీ తీసుకోవడంలో అలసత్వం ప్రదర్శించడంతోనే ప్రశాంత్ స్తంభంపై నుంచి కిందపడిపోయాడని కుటుంబసభ్యులు ఆరోపించారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతోనే నా కుమారుడిని పొట్టనపెట్టుకున్నారని తల్లిదండ్రులు రోదించారు. విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్లు బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.10లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. భార్య సరితతో శుక్రవారం ఉదయం ఫోన్ చేసిన ప్రశాంత్.. కొన్ని గంటల వ్యవధిలో తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో కుటుంబసభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహం వద్ద రోదించారు.

అబార్షన్‌కు ఒప్పుకోలేదని.. విడాకుల నోటీసులు

న్యాయం కోసం చంటిబిడ్డతో భర్త ఇంటి ముందు భార్య ఆందోళన

కుటుంబసభ్యులతో కలిసి భర్త ఇంటి ముందు ఆందోళన చేస్తున్న శ్రీరమ్య

దుండిగల్, జనవరి 10: అగ్ని సాక్షిగా పండ్లి చేసుకున్న భార్యను ప్రసూతి కోసమని పుట్టింటికి పంపిన ఓ ప్రబుద్ధుడు ఏకంగా సదరు యువతికి విడాకుల నోటీసులు పంపించాడు. దీంతో ఏం తోచని ఆ ఇల్లాలు తనకు న్యాయం చేయాలంటూ భర్త ఇంటి ముందు చిన్నారితో కలిసి ఆందోళనకు దిగింది. గత నాలుగురోజులుగా ఇంటి ముందు పడిగాపులు కాస్తున్నా భర్త, అతడి కుటుంబ సభ్యులు స్పందించడంలేదు. ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఉడాయించాడు. వివరాలలోకి వెళితే... ఏపీలోని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన శ్రీరమ్య అనే యువతికి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ పరిధిలోని సూరారం డివిజన్, శ్రీలక్ష్మీనగర్‌లో నివాసముంటున్న పైనం భాస్కరరావు చిన్న కొడుకు శ్రీతేజతో 2023 ఫిబ్రవరిలో వివాహమైంది. పెండ్లి సమయంలో కట్నంగా శ్రీతేజ్ అత్తింటి వారి నుంచి సుమారు రూ.40లక్షలు దండుకున్నాడు. అయితే పెండ్లియ్యాక మూడు నెలలకు శ్రీరమ్య గర్భం దాల్చినట్లు తేలడంతో అబార్షన్ చేయించుకోవాలని అత్తింటి వారు పట్టుపట్టారు. దీనికి శ్రీరమ్య అంగీకరించకపోవడంతో తెలివిగా ఇక్కడే సీమంతం చేసి పుట్టింటికి పంపిచారు. అనంతరం శ్రీతేజ తనకు విడాకులు కావాలంటూ శ్రీరమ్యకు కోర్టు ద్వారా నోటీసులు పంపించాడు. ఈ లోగా తనకేమి ఎరుగనట్లు కొడుకు బారసాలకు ఆంధ్రాకు వెళ్లాడు. తదుపరి నోటీసులు అందుకున్న శ్రీరమ్య పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించినా, పోలీస్ కేసు పెట్టినా స్పందించలేదు. పైగా తాను కోర్టు ద్వారానే చూసుకుంటానంటూ తప్పించుకుంటున్నాడు. తన వైపు ఎలాంటి తప్పు లేకున్నా, కేవలం అబార్షన్ చేసుకోమంటే చేసుకోలేదనే ఒకే ఒక్క కారణంతో ఇంత వరకు తెగించారని శ్రీరమ్య రోదిస్తూ విషయాన్ని వెల్లడించింది. తనకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదంటూ ఇంటి ముందు కుటుంబసభ్యులతో కలిసి ఆందోళన చేస్తున్నది. స్థానికులు సైతం సదరు యువతికి మద్దతు తెలుపుతున్నా శ్రీతేజ కుటుంబంలో ఎటువంటి చలనం రాకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆల్ఫాజోలం పట్టివేత.. ఇద్దరి అరెస్టు

నగరంలోని కల్లు కాంపౌండ్‌లకు సరఫరా

ఆల్ఫాజోలంను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

సిటీబ్యూరో, జనవరి 10(నమస్తే తెలంగాణ): మూతపడిన కోళ్ల ఫారంలో గుట్టుచప్పుడు కాకుండా ఆల్ఫాజోలం మత్తు పదార్థాన్ని తయారు చేసి, నగరంలోని కల్లు కాంపౌండ్‌లకు సరఫరా చేస్తున్న ఓ ముఠా గుట్టును అబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు రట్టు చేశారు. అబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. ఏపీ నుంచి పెద్ద ఎత్తున నగరానికి ఆల్ఫాజోలం సరఫరా అవుతున్నట్లు సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు శుక్రవారం దాచ్‌పల్లి, అద్దంకి, నార్కట్‌పల్లి, మిర్యాలగూడ చౌరస్తా తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాయి. ఇందులో భాగంగా అద్దంకి నుంచి నగరం వైపు వస్తున్న మారుతి కారును తనిఖీ చేయగా.. అందులో 700 గ్రాముల ఆల్ఫాజోలం లభించింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న రాజశేఖర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా.. ఏపీలోని ప్రకాశం జిల్లా, దర్శి తాలుక, ముళ్లమూరు మండలంలోని ఉమామహేశ్వరం అనే మారుమూల గ్రామంలో మూతపడి ఉన్న కోళ్ల ఫారంలో ఆల్ఫాజోలం తయారు చేస్తున్నట్లు తేలింది. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్ బృందాలు ఆ కోళ్లఫారంపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఆల్ఫాజోలం తయారు చేస్తున్న చైతన్యకృష్ణను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి 5.535కిలోల ఆల్ఫాజోలం, రసాయన తయారీ పరికరాలను సీజ్ చేశారు. పట్టుబడిన మత్తు పదార్థం విలువ రూ.55లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే నిందితుడు ఏడు దశల్లో ఉండే ఆల్ఫాజోలంను ఐదు దశల్లో తయారు చేసి సికింద్రాబాద్‌లో కల్లు కాంపౌండ్‌లు నిర్వహించే బిచ్చు వెంకటేశం, కామారెడ్డిలో కల్లు కాంపౌండ్‌లు నిర్వహించే ప్రసాద్‌గౌడ్‌లకు విక్రయిస్తాడని నిందితులు విచారణలో వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి కల్లు కాంపౌండ్‌లకు సరఫరా చేస్తున్న బిచ్చు వెంకటేశం, ప్రసాద్‌గౌడ్‌లపై కేసులు నమోదు చేసినట్లు ఈడీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో సీఐ నాగరాజు బృందం పాల్గొన్నది.

రెడిమిక్స్ లారీ బోల్తా.. డ్రైవర్ మృతి

శేరిలింగంపల్లి, జనవరి 10: అతివేగంగా వెళ్తున్న ఓ రెడిమిక్స్ లారీ అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటనలో లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ తీవ్ర గాయాలతో మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం... జార్ఖండ్ రాష్ట్రం రామ్‌ఘర్ పరిధిలోని మురుబండ స్వార్థి బోరోబింగ్‌కు చెందిన కులదీప్‌కుమార్(34), బతుకుదెరువు నిమిత్తం నగరానికి వలస వచ్చి రెడిమిక్స్ లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా, గురువారం అర్ధరాత్రి రెడిమిక్స్ లారీని నడుపుతూ వట్టినాగులపల్లి నుంచి గోపన్‌పల్లి వైపు వస్తున్నాడు. అతివేగంగా నడపడంతో మార్గమధ్యలో ఎన్‌టీఆర్‌నగర్ ప్రణీత్ విల్లాస్ వద్ద గల మూలమలుపులో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రెడిమిక్స్ లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ కులదీప్‌కుమార్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని క్యాబిన్ నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. అతివేగంతోనే రెడిమిక్స్ లారీ అదుపుతప్పి పల్టీకొట్టిందని పోలీసులు తెలిపారు.

ఆకట్టుకున్న యోగా పోటీలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: సెయింట్ జోసెఫ్ స్కూల్(హబ్సిగూడ) వేదికగా జరుగుతున్న 68వ జాతీయ స్కూల్ గేమ్స్ యోగాసన పోటీలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. శుక్రవారం జరిగిన బాలికల అండర్-14 ఆర్టిస్టిక్ యోగా ఫైనల్ ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన గడ్డం సునీత 21 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో క్రితిక దత్తా(త్రిపుర, 23), పాయల్ నిర్మల్కార్(ఛత్తీస్‌గఢ్, 22.5), రిద్ధిమ ఘోశ్(పశ్చిమబెంగాల్, 22), తనీశ(సీఐఎస్‌సీఈ, 21.5) ముందంజలో నిలిచారు. మరోవైపు రిథమిక్ యోగాలో సారా సుకాంత్(ఢిల్లీ) అగ్రస్థానం కైవసం చేసుకున్నది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సల్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326937

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 25/01-కర్ణాటక; 18/02-కాశీ; 14/03-ముక్తినాథ్; 04/05-చార్‌ధామ్, 07/05-దో ధామ్, సరస్వతి పుష్కరాలు @ 9676637578, 9908844377. NT-326634

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-337706

BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

★(అత్తాపూర్) 2 లక్షలు పెట్టుబడి పెట్టగలిగే సూపర్ స్టాకిస్ట్ కావలెను. క్రింద నెంబర్‌కు వాట్సాప్‌లో మెసేజ్ చేయండి: 9652438769. NT-337730

PLOTS & LANDS FOR SALE

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు "ఓపెన్ ప్లాట్లు" మరియు "వ్యవసాయ భూములు" అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

PLOT FOR SALE

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/- (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027. NT-326927

★JB's INFRA PROJECTS offering Highway Facing HMDA, DTCP Plots Kongarakalan, Ibrahimpatnam, Mall, Choutuppal. Bank Loan avilable. Call for more details: 9985247475. NT-338993

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720. NT-326615

★Residential Plots for Sale at Turkayamjal Near Tulip Grand Hotel, 5 Mints. Drive to Outer Ring Road, 100 Meters from Nagarjuna Sagar Main Road. Contact: 9100577007. NT-036

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

LAND FOR SALE

★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

WANTED

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు అంబులెన్స్ మరియు కారు నడుపుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558. NT-327501

★అర్జెంటుగా కావలెను: టెలికాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సేల్స్ గర్ల్స్ & బాయ్స్, ఆఫీస్ బాయ్స్, హౌస్‌కీపింగ్ కావలెను. Salary: 15,000/- నుండి 18,000/- వరకు. Phone No: 6304066234. NT-326639

★అనుభవంగల సూపర్‌వైజర్ జీతం: 15 వేలు; లోడింగ్ బాయ్స్: 14 వేలు; అకౌంటెంట్, హెవీ & లైట్ డ్రైవర్లు: 20 వేలు; హౌస్‌కీపింగ్ బాయ్స్: 13 వేలు కావలెను. 9100222333, 8885992363. NT-PB

CHANGE OF NAME

★I, PALUGULLA GOVARDHAN REDDY, S/o. Chinnapa Reddy, R/o. Plot No. 26, Opp. Shilparamam, Madhapur, Serilingampally, K.V. Rangareddy-500 081, T.S. My incrrect Name PALAGULLA GOVARDHANAREDDY & correct Name is PALUGULLA GOVARDHAN RE